జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 28 డిసెంబర్ 2025 పేజీలు : 14



2 లో..

ఆర్యవైశ్యులు రాజకీయంగా చైతన్యవంతులు కావాలి

## శ్రీ త్రిదండి రామానుజ జీయర్ స్వామితో కలిసి సుదర్శన యజ్ఞంలో పాల్గొన్న ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



2 లో..

మిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురం లో ఉన్న శ్రీ రుక్మిణి సత్యభామ స్మమేత శ్రీ కృష్ణ దేవాలయం ( గీత మందిర్ ) లో ధనుర్మాస వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు.

## జీఓ 252 ను వెంటనే సవరించాలని
# నిరసనలు

జర్నలిస్టులకు అన్యాయం చేస్తే సమాజమే సహించదు
హక్కుల సాధన కోసం అంతు చూసేందుకైనా సంసిద్ధం
టీయూడబ్ల్యూజే 143 జిల్లా అధ్యక్షులు గుండగోని జయశంకర్ గౌడ్
కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టుల భారీ నిరసనలో కలెక్టర్‌కు వినతి పత్రం



10 లో..

## యాదాద్రి నృసింహుని వైకుంఠ
# ఏకాదశి ఏర్పాట్ల పరిశీలన.

**యాదగిరిగుట్ట డిసెంబర్ 27(ప్రజా జ్యోతి):** యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో ఈనెల 30న వైకుంఠ ఏకాదశికి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనమునకు వచ్చే భక్తుల రద్దీ కనుగుణముగా చేపట్టిన ఏర్పాట్లను అధికారులు శనివారం పరిశీలించారు వెంకట్రావు డీసీపీ ఆకాంక్ష యాదవ్ ఆలయ ప్రాంగణమంతా పరిశీలించారు. క్యూ లైన్స్ ఏర్పాట్లు,సెక్టార్స్ ఏర్పాటు, దర్శన ఏర్పాట్లు భద్రతాపరమైన ఏర్పాట్లు పర్యవేక్షించారు. దేవస్థాన భద్రతా ప్రమాణాల దృష్ట్యా శ్రీ స్వామివారి దర్శనార్థమై వచ్చే భక్తులను, భక్తుల వస్తు సామాగ్రి తనిఖీ చేయు నూతన బ్యాగేజీ స్కానర్ ని ట్రయిల్ రన్ చేసి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఏసీపీ శ్రీనివాస నాయుడు దేవస్థాన డిప్యూటీ ఆఫీసర్ డి భాస్కర్ శర్మ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె దయాకర్ రెడ్డి, ఎస్పీఎఫ్ సిబ్బంది పోలీసు సిబ్బంది ఆలయ అధికారులు పాల్గొన్నారు.



## గడ్డివాము దగ్ధం.

**నడిగూడెం, డిసెంబర్ 27, ప్రజా జ్యోతి:**



మండలంలోనిరామాపురం గ్రామానికి చెందిన సాలె పిచ్చయ్య కు చెందిన 400 మోపుల గడ్డి వాము దగ్ధం అయింది సుమారు 30 వేలు నష్టం వాటిల్లిందని బాధితుడి ఆవేదన వ్యక్తం చేశాడు. సంబంధిత అధికారులు విచారణ జరిపి నష్టపరిహారం చెల్లించాలని కోరాడు.

## ఘనంగా మత్స్యకారుల
# క్రీడా పోటీలు

సాగర్ తీరాన క్రికెట్ సందడి
పోలీస్ గ్రౌండ్‌లో అట్టహాసంగా ప్రారంభమైన టోర్నమెంట్
ముఖ్య అతిథులుగా పట్టణ ఎస్ఐ ముత్తయ్యకాంగ్రెస్ నాయకులు రాంబాబు,మాజీ కౌన్సిలర్ రామకృష్ణ



2 లో..

# శ్రీ త్రిదండి రామానుజ జీయర్ స్వామి తో కలిసి సుదర్శన యజ్ఞం లో పాల్గొన్న ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



**మిర్యాలగూడ, డిసెంబర్ 27,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురం లో ఉన్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణ దేవాలయం ( గీత మందిర్ ) లో ధనుర్మాస వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం సుదర్శన యజ్ఞం నిర్వహించారు. పూర్ణాహుతి కార్యక్రమానికి ప్రముఖ ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీశ్రీ త్రిదండి రామచంద్ర రామానుజ జీయర్ స్వామి ముఖ్య అతిథిగా విచ్చేయడంతో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ఆయనకు సాదరంగా స్వాగతం పలికి , జీయర్ స్వామి తో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బండారు కుశలయ్య, ప్రముఖ మిల్లర్ గుడిపాటి నవీన్, ఆలయ కమిటీ సభ్యులు గోళ్ళ వేణు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులు రాజకీయంగా చైతన్యవంతులు కావాలి

**వేద ఆర్యవైశ్య కుటుంబాలకు అండగా నిలవాలి**

**ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా**

**కోదాడ టౌన్, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి):**

ఆర్యవైశ్యులు వ్యాపార రంగాల్లోనే కాకుండా రాజకీయంగా చైతన్యవంతులు కావాలని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తెలిపారు. శనివారం కోదాడ పట్టణంలో ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా ఇటీవల నియామకమైన ఎర్ర శ్రీనివాస్ ఆహ్వానం మేరకు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు తో కలిసి పాల్గొని మాట్లాడారు. ఆర్యవైశ్యుల అన్ని రంగాల్లో ముందుండి పేదలకు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు. తమ సంఘం ఆధ్వర్యంలో దేశంలోని 28 రాష్ట్రాల తో పాటు అనేక దేశాల్లో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఆర్యవైశ్యులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేందుకు అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు ఫెడరేషన్ నిత్యం పనిచేస్తుందన్నారు. వైశ్యుల సంక్షేమం కొరకు ఐవిఎఫ్ అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఎర్ర శ్రీనివాస్ దంపతులు వారి కుటుంబ సభ్యులతో కలిసి ఉప్పల శ్రీనివాస్ గుప్తాను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎర్ర శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘ నాయకులు పైడిమరి సత్తిబాబు, నారాయణరావు,





వెంకటనారాయణ, ఓరుగంటి ప్రభాకర్, నీలా సత్యనారాయణ, ఇమ్మడి రమేష్, రాయపూడి వెంకటనారాయణ, వెంపటి మధు, ఓరుగంటి కిట్టు, కుక్కుడపు బాబు, యాద సుధాకర్, అశోక్,పందిరి సత్యనారాయణ, చల్లా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# కాలువలో దూకి గృహిణి ఆత్మహత్యాయత్నం

**హాలియా,డిసెంబర్27(ప్రజా జ్యోతి)**

కుటుంబ కలహాలతో గృహిణి సాగర్ ఎడమ కాలువలో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన శనివారం హాలియాలో చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దవూర మండలం పోతునూరు గ్రామానికి చెందిన మద్దూరి ప్రేమలత (30) శనివారం ఉదయం పోతునూరు నుంచి ఆర్టిసి బస్సు ఎక్కి హాలియా పోలీస్ స్టేషన్ వద్ద దిగింది.అక్కడి నుంచి నడుచుకుంటూ సాగర్ ఎడమ కాలువ క్రస్ట్ గేట్ల వెనుక భాగాన ఉన్న కాలువలో దూకి ఆత్మహత్యానికి పాల్పడింది.దీంతో అక్కడే ఉన్న కొంతమంది కూలీలు గమనించి మహిళను కాపాడారు. మహిళ అపస్మారక స్థితికి చేరుకోవడంతో వెంటనే 108 అంబులెన్స్ కు సమాచారం ఇచ్చారు.సిబ్బంది మహిళను అంబులెన్స్ లోనే ప్రాథమిక చికిత్స అందిస్తూ ప్రాణాలకు ప్రమాదం లేకుండా సాగర్ కమలా నెహ్రూ ఆసుపత్రికి తరలించారు.మహిళ ప్రాణాలతో బయటపడేందుకు చికిత్స అందించిన 108 సిబ్బంది షేక్ గౌస్ పాషా బొడ్డుపల్లి శివలను బంధువులు అభినందించారు.



# ఘనంగా మత్స్యకారుల క్రీడా పోటీలు

**సాగర్ తీరాన క్రికెట్ సందడి**

**పోలీస్ గ్రౌండ్‌లో అట్టహాసంగా ప్రారంభమైన టోర్నమెంట్**

**ముఖ్య అతిథులుగా పట్టణ ఎస్ఐ ముత్తయ్యకాంగ్రెస్ నాయకులు రాంబాబు,మాజీ కౌన్సిలర్ రామకృష్ణ**

**నాగార్జునసాగర్ డిసెంబర్ 27 ప్రజా జ్యోతి**

నిత్యం నీటి అలలతో వేట సాగించే మత్స్యకారులు,మైదానంలో బ్యాట్ పట్టి బౌండరీల వేట సాగించారు.మత్స్యకార యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు స్థానిక మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ అత్యంత ఉత్సాహంగా సాగింది,శుక్రవారం పైలాన్ కాలనీలోని పోలీస్ గ్రౌండ్ ప్రాంగణంలో క్రికెట్ టోర్నమెంట్ క్రీడా పోటీలను అత్యంత వైభవంగా నిర్వహించారు,ఈ క్రికెట్ పోటీల ప్రారంభోత్సవా నికి ముఖ్య అతిథులుగా నాగార్జునసాగర్ పట్టణ ఎస్ఐ ముత్తయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుకూరి రాంబాబు,నందికొండ 9వ వార్డు మాజీ కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ,కలిసి రిబ్బన్ కట్ చేసి, క్రీడాకారులను పరిచయం చేసుకుని టోర్నమెంట్‌ను ప్రారంభించారు.అనంతరం



అతిథులు స్వయంగా బ్యాటింగ్,బౌలింగ్ చేసి క్రీడాకారుల్లో



నూతనోత్సాహాన్ని నింపారు.ఈ సందర్భంగా ఎస్ఐ ముత్తయ్య మాట్లాడుతూ యువత వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల వైపు మళ్లాలి,నిత్యం క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు.కాంగ్రెస్ నాయకులు మధుకూరి రాంబాబు మాట్లాడుతూ నాగార్జునసాగర్ మత్స్యకార సొసైటీ వారు ఐక్యతతో ఇటువంటి క్రీడ పోటీల టోర్నమెంట్ పెద్ద ఎత్తున నిర్వహించడం అభినందనీయ మని,అన్నారు,మత్స్యకారులు నిత్యం కృష్ణమ్మని నమ్ముకొని కష్టపడి పనిచేసే వారని వారి జీవితంలో ఎదురయ్యే ఒత్తిడిని దూరం చేసుకోవడానికి ఇలాంటి క్రీడా పోటీలు ఎంతో అవసరమనరు అలాగే యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా క్రీడా స్ఫూర్తిని ప్రతిపాదించాలనిపేర్కొన్నారు.మాజీ కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ మాట్లాడుతూ క్రీడాకారులకు తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుంది,గెలుపు ఓటముల కంటే క్రీడల్లో పాల్గొనడం ముఖ్యం,ఇది మత్స్యకార సోదరుల మధ్య ఐక్యతను మరియు స్నేహభావాన్ని పెంపొందిస్తుంది అని ఆయన వ్యాఖ్యానించారు.ఈ నెల 26 నుంచి 30 వరకు ఐదు రోజుల పాటు ఈ టోర్నమెంట్ కొనసాగనుంది,ఈ క్రీడ పోటీలలో పాల్గొనే జట్టులు,1) గంగపుత్ర,టీం కెప్టెన్ మైలపల్లి శ్రీను,2) ఓజి లయన్స్ టీం కెప్టెన్ సిహెచ్ దేవుడు,3) సాగర్ వారియర్స్ టీం కెప్టెన్ కారే బిన్నీ,4) సాగర్ సూపర్ కింగ్స్ టీం కెప్టెన్ కోడా శివాజీ,5) సాగర్ వేవ్స్ టీం కెప్టెన్ ఓ శివ,జట్లు ఈ పోటీల్లో తలపడుతున్నాయి,విజేతలకు అనంతరం బహుమత ప్రధానం 30 ఉంటుంది,ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మత్స్యకార సంఘం అధ్యక్షులు రమణ,కార్యదర్శి తాతారావు, ఉపాధ్యక్షులు వెంకటేష్,డైరెక్టర్లు,సంఘము నాయకులు,పట్టణ ప్రముఖులు,పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు పాల్గొన్నారు.క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.పోలీస్ గ్రౌండ్ అంతా క్రీడాకారుల కేరింతలు,ప్రేక్షకుల చప్పట్లతో మారుమోగిపోతోంది.

# రెండవసారి సర్పంచ్ శోభన్ బాబుకు సన్మానం

### ముదిరాజ్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్




ఆలేరు డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం లోని శ్రీనివాసపురం గ్రామ సర్పంచ్ వడ్ల శోభన్ బాబు రెండవసారిగా ఎన్నిక కావడంతో శనివారం ఆలేరు పట్టణంలో శర్బనాపురం గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఎదు వెంకటేష్ , కార్యదర్శి శ్రీశైలం, జాంగిర్, కృష్ణ ,నర్సింలు, వెంకటేష్ ,నవీన్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

### పెన్షనర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య

**కోదాడ టౌన్, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా పెన్షనర్ల సంఘానికి నూతనంగా ఎన్నికైన కార్యవర్గం పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని కార్యాలయంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన ఇటీవల సూర్యాపేట జిల్లా కార్యవర్గంలో కోదాడ నుంచి అధ్యక్షులుగా ఎన్నికైన బొల్లు రాంబాబు, విద్యాసాగర్, రవీంద్రనాథ్ ఠాగూర్, శోభారాణి,పొట్ట జగన్మోహన్ తో పాటు ఇతర సభ్యులకు శు భాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పెన్షనర్లకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత నగదు వైద్య సేవలు అందేలా చూడాలన్నారు. రాష్ట్ర సంఘం పిలుపుమేరకు పెన్షనర్ల సమస్యలపై జరిగే పోరాటాలకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, హమీద్ ఖాన్, జానయ్య, వీరబాబు,





భ్రమరాంబ, ఎస్ దాని, బాలే మియా, హాజీ నాయక్ గురవయ్య పందిరి రఘువరన్, ప్రసాద్, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేత



**ఆలేరు డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబ సభ్యులు రామనర్సయ్య ఇటీవల గుండెపోటు రావడంతో వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు జాలపు సురేందర్ రెడ్డి పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో కాంటెస్టర్ సర్పంచ్ రాఘవేంద్ర, బిక్షపతి, బాబు ,సుభాష్, నరేష్, సాయికుమార్ ,వినయ్ ,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## జంగాలవారి గూడెంలో నిఘా నేత్రాలు ఏర్పాటు

**నిడమానూరు, డిసెంబర్ 27(ప్రజాజ్యోతి):**

నిడమనూరు మండలంలోని గుంటిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని జంగలవారి గూడెంలో నిడమనూరు ఎస్ఐ ఉప్పు సురేష్ ఆదేశాల మేరకు నిఘా నేత్రాలు ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా దాతలు ఉప సర్పంచ్ కళ్ళెం యాదయ్య , కాంగ్రెస్ పార్టీ నాయకుధు సిరిశాల యాదగిరిలు మాట్లాడుతూ నిఘా నేత్రాలు ఏర్పాటు చేయడంతో నేరాలు, దొంగతనాలు, ప్రమాదాలకు అరికట్టవచ్చు అని పేర్కొన్నారు. అదేవిధంగా మిగితా మరికొందరు ఏడవ వార్డ్ మెంబర్ మోతే ఎల్లయ్య, శిరీషాల నరసింహ, డబ్బా కొట్టు శిరీషాల భాస్కర్, సిరిశాల సోమయ్య ,వానరాశి తిరుపతయ్య ,శిరీషాల నరసింహ ,సిరిశాల సహదేవ్, ఆలేటి తిరుపతయ్య, సిరిశాల లక్ష్మణ్, కళ్లెం సుధాకర్, గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ తోడుగా నీడగా ఉంటామని మనవి చేస్తున్నామని తెలిపారు.



# విధి నిర్వహణలో ఆదర్శంగా నిలిచిన ఎస్సై నరేష్‌కు గుర్తింపు

### ఎన్నికల విధుల్లో సమర్థతకు ఎస్పీ నరసింహా చేతుల మీదుగా రివార్డు



గరిడేపల్లి,డిసెంబర్ 23(ప్రజా జ్యోతి):స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా శాంతియుతం గా ఎన్నికల ప్రక్రియను విజయవం తంగా నిర్వహించిన గరిడేపల్లి ఎస్ఐ చలికంటి నరేష్‌ను సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసిం హా ప్రత్యేకంగా అభినందించారు. ఎన్నికల విధుల్లో చూపిన నిబద్ధత, అప్రమత్తత,సమర్థతకు గుర్తింపుగా ఎస్పీ చేతుల మీదుగా ఎస్ఐ నరేష్‌కు క్యాష్ రివార్డు అందజేశారు ఈ సందర్భంగా ఎస్పీ నర్సింహ మాట్లాడుతూ,ఎన్నికల సమయం లో శాంతి భద్రతల పరిరక్షణ పోలీస్ శాఖకు అత్యంత కీలకమైన బాధ్యత అని తెలిపారు. మండలం లో ఎన్నికలు ఎప్పుడు జరిగినా సమస్యాత్మక గ్రామాల్లో ఏదో ఒక ఘర్షణ జరిగేదని, ఈసారి ఎన్నికల్లో ఎక్కడా ఉద్రిక్తతలకు చోటివ్వకుండా అన్ని గ్రామాల్లో శాంతియుత వాతావరణంలో పోలింగ్ పూర్తయ్యేలా ఎస్సైనరేష్ ప్రత్యేక దృష్టి పెట్టి ఫలితాన్ని సాధించారని తెలిపారు. గరిడేపల్లి మండల పరిధిలో ఎన్నికల ముందు నుంచే ముందస్తు చర్యలు తీసుకోవడం, సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం,రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం పాటించడం ద్వారా ఎలాంటి గొడవలు,హింసాత్మక ఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ నరేష్ సమర్థంగా విధులు నిర్వర్తించారని ప్రశంసించారు. పోలింగ్ రోజు నుంచి ఫలితాల ప్రకటన వరకు పూర్తి అప్రమత్తతతో పోలీస్ బందోబస్తును నిర్వహిస్తూ,ప్రజలకు భద్రతాభావాన్ని కల్పించారని ఎస్పీ పేర్కొన్నారు. ఇలాంటి బాధ్యతాయు తమైన పనితీరు ఇతర అధికారుల కు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. రివార్డు అందుకున్న అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ, తనకు లభించిన ఈ గుర్తింపు తన ఒక్కరి కృషి కాదని,గరిడేపల్లి పోలీస్ సిబ్బంది సమిష్టి శ్రమ ఫలితమని అన్నారు. ప్రజల సహకారం,ఉన్నతాధికారుల మార్గదర్శకత్వం తోనే ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించగలిగామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజల భద్రతకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తూ విధులు నిర్వహిస్తానని చెప్పారు.

# నాపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు

**ఆలేరు డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి)**

తనపై అసత్య ప్రచారాలు జరుగుతున్నాయని, అందులో ఎలాంటి నిజం లేదని కందడి ప్రకాష్ రెడ్డి అన్నారు. ఆలేరు మండల కేంద్రంలోని గౌడ సంఘ భవనంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సూరారం యాదగిరి అనే వ్యక్తితో తనకు ఎలాంటి వ్యక్తిగత లేదా వ్యాపార సంబంధాలు లేవని స్పష్టం చేశారు. ఎక్సెలెన్స్ యజమాన్యం తరపున సుదర్శన్‌తో కలిసి కేవలం సైడ్ డెవలప్మెంట్ కోసం మాత్రమే అగ్రిమెంట్ చేసుకున్నామని తెలిపారు. కొన్ని సైట్ల విషయంలో లావాదేవీల సమస్య ఉందని చెబుతూ సూరారం యాదగిరి చెక్కు ఇచ్చాడని, అయితే అది క్లియర్ కాకపోవడంతో ఈ వివాదం మొదలైందని అన్నారు. ఈ క్రమంలో తమపై అసత్య ఆరోపణలు చేస్తూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నాడని మండిపడ్డారు. తనపై కులం పేరుతో దూషించినట్లు వస్తున్న ఆరోపణల్లో కూడా ఎలాంటి నిజం లేదని, సూరారం యాదగిరి కులం ఏదో కూడా తనకు తెలియదని ప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. తప్పుడు ఆరోపణల ద్వారా తన ప్రతిష్టను దెబ్బతీయాలనే ప్రయత్నం జరుగుతోందని ఆయన అన్నారు.



# ముదిరాజులు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

## శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్

**ఆలేరు డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి)**

ముదిరాజులు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని శాసనమండలి డిప్యూటీ చైర్మన్,ఎమ్మెల్సీ బండ ప్రకాష్ అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లాఆలేరు పట్టణంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనమెంతో, మనకంత అనే నినాదంతో ముదిరాజుల హక్కుల కొరకు కృషి చేయాలని సూచించారు.ఎన్టీఆర్ ఆయాంలో చెరువుల లీజు రద్దు చేశారన్నారు.దీని ప్రతిఘటిస్తూ మచ్చ కార్లుర్యాలీ నిర్వహించరాని గుర్తు చేశారు.33 జిల్లాలలో లీడర్షిప్ డెవలప్మెంట్చేయాలన్నారు.33 జిల్లాల్లో మత్స్య పరిశ్రమ ఏర్పాటుకీ కృషి చేశామని, గతము లో 30 డైరెక్టర్లు ఉంటే, ఇప్పుడు 300 డైరెక్టర్లు రాష్ట్ర ము ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముదిరాజులకు , రాజుల చరిత్ర ఉందని , పోరాటాలు చేసి ,అనేక శాసనాలు చేసిన పరిస్థితిఉందన్నారు. త్యాగాలు పోరాటాలు లేకుండా ఎవరు ఎదగరని చెప్పారు. 1964లో జీవో నెంబర్ 98 ప్రకారం మత్స్యకారులుగా గుర్తించబడ్డామని,నేడు ముదిరాజులుగాగుర్తించబడుతున్నామని చెప్పారు.పోలీస్ కిష్టన్న ,పండుగ సాయన్న ఎంతోమందితో పాటు, ఎంతోమంది కులం వృద్ధి కొరకు కృషి చేశారన్నారు.సికింద్రాబాద్ లో ఉజ్జయిని మహంకాళి టెంపుల్ ఐదు ఎకరాలలో కట్టిన సూరటి అప్పయ్య ముదిరాజ్ అని గుర్తు చేశారు. అక్కన్న ,మాదన్న దేవాలయం,ముత్తయ్య ముదిరాజ్ , జంగయ్య ముదిరాజ్, వెంకట స్వామి ముదిరాజ్ ఆలయాల అభివృద్ధికి పని చేశారన్నారు.జగన్నాథరావు డిప్యూటీ సీఎం గా పని చేశారని పేర్కొన్నారు. 33 జిల్లాలో మండల ,గ్రామ కమిటీలను పటిష్ట పరచాలని పిలుపునిచ్చారు. కల్వకుంట్ల మరియు కొన్ని ప్రాంతాలలో జీవనోపాది కొరకు తాళ్లు ఎక్కినముదిరాజులు ఉన్నారన్నారు.ఆర్థిక విధానాలు , జీవనంలో వస్తున్న ఇబ్బందుల వల్ల అంతరాలు ఏర్పడ్డాయి అన్నారు. కమ్యూనిస్టు పార్టీ నుండి ఆనందదేవి ఎమ్మెల్యేగా గెలిచి పని చేశారన్నారు. సమ్మక్క సారలక్క కొమరం భీం, ఇంద్రవెల్లిలో జాతరలో ముదిరాజులదే ముఖ్య పాత్ర అని చెప్పారు. కమ్యూనిస్టు జండాలతో పాటు , ముదిరాజ్ జెండాలు ఉంటాయన్నారు. మన వారసత్వ సంస్కృతిని కాపాడేందుకు అందరు కృషి చేయాలని పేర్కొన్నారు.ఆర్థిక మంత్రి పనిచేసిన ఈటెల రాజేందర్ 75 కోట్ల తో 500 కమ్యూనిటీ హాల్ నిర్మించబడ్డాయన్నారు. తన ఎమ్మెల్సీ నిధుల నుండి 8 కోట్ల రూపాయలతో ముదిరాజ్ భవనాల నిర్మాణాము చేశామన్నారు.దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా ముదిరాజ్ నుండి గెలిచిన సర్పంచ్లకు ధనవంతు సహకారం అందిస్తామన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో రంగ భవనాల కొరకు నిధులు





కేటాయించానన్నారు.ప్రభుత్వంతో మాట్లాడి కోకపైట్లో 5 ఎకరాల స్థలాన్ని తీసుకోవడం జరిగిందన్నారు. భూమి విలువ 750 కోట్లు ఉంటుందన్నారు.భవన నిర్మాణాన్ని అందరి సహకారంతో పూర్తి చేస్తామన్నారు.ఈ సమావేశానికి యాదాద్రి భువనగిరి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొలుపుల హరినాథ్ సబ అధ్యక్షత వహించారు.ఈ సమావేశంలో పెంట నరసింహ, సాదు విజయ్, కొలుపుల కమలాకర్, పాశం సంజయ్ బాబు, పల్లెపాటి బాలయ్య, పండుగ బాలు, జొరక ఎల్లేష్, చింతకాయల దినేష్, గడ్డం సిద్ధులు, బెదర పోయిన శంకరయ్య, నుతి రమేష్, పిట్టల అశోక్ , ఆలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల సర్పంచులు, వార్డు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నట్టల నివారణ మందుల ద్వారా జీవాలలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది



**.నూతనకల్.. డిసెంబర్ 27 ప్రజా జ్యోతి**

:పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే నట్టల నివారణ కార్యక్రమాన్ని గొర్రెలు మేకల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ లు అన్నారు.శనివారం మండల కేంద్రంలో నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ నట్టల నివారణ మందు తాగించడం వలన జీవాలలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు.1145 జీవాలకు నట్టల నివారణ మందులను వేసినట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ రవికుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది విజయ కుమారి,సాయి,గోపాల్ రెడ్డి, గోపాలమిత్ర సైదులు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఎన్నిక

**నూతనకల్.. డిసెంబర్ 27 ప్రజా జ్యోతి :**

మండల పరిధిలోని వెంకేపల్లి కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ అధ్యక్షునిగా పాల్వాయి రవీందర్ ను గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ఎన్నుకున్నట్లు తెలిపారు . గ్రామ ఉపాధ్యక్షుడిగా చూడి విజయ రెడ్డి కార్యదర్శిగా సైరెడ్డి ఆది రెడ్డి కోశాధికారి ఎనగందుల యాదగిరి సహాయ కార్యదర్శి తీపి రెడ్డి లింగారెడ్డి ల తో కూడిన నూతన కమిటీని ఎన్నుకున్నారు తమ ఎన్నికకు సహకరించిన భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి తుంగతుర్తి శాసనసభ్యులకు మందుల సామేల్ డిసిసి అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య మండల పార్టీ అధ్యక్షులకు నాగం సుధాకర్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా



కృషి చేస్తానని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ఐకమత్యంతో పనిచేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్ట అర్జున్ రెడ్డి సైరెడ్డి వీరారెడ్డి పాల్వాయి సూరయ్య మాజీ సర్పంచ్ బత్తుల యాదగిరి సై రెడ్డి మధుసూదన్ రెడ్డి ఎలిపెద్ది రవీందర్ రెడ్డి మాసిరెడ్డి రాంరెడ్డి ఎలిపెద్ది పాపిరెడ్డి కుంట వెంకట్ రెడ్డి తీపి రెడ్డి ఆది రెడ్డి తొనకునూరి వెంకన్న మాతంగి గోవర్ధన్ పాల్వాయి శ్రీనివాస్ గ్రామస్తులు పాల్గొన్నారు

# శ్రీ శ్రీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి “నూతన క్యాలెండర్ ఆవిష్కరణ”

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి**

)మండలంలోని కనుముక్కుల గ్రామంలో గల శ్రీ శ్రీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో నూతన క్యాలెండర్ను ఆలయ చైర్మన్ కోట మల్లారెడ్డి పుష్పలత ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మల్లారెడ్డి పుష్పలత మాట్లాడుతూ, ఈ నెల 30వ తేదీన జరగనున్న ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వారం దర్శనానికి భవత్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కనుముక్కుల గ్రామ సర్పంచ్ చుక్క శోభ శంకర్, ఉప సర్పంచ్ పడమటి మహిపాల్ రెడ్డి, వార్డు సభ్యులు నూకల దేవి లింగస్వామి, కొమ్ము భారతమ్మ బాబు, పడమటి శ్రీనివాస్ రెడ్డి, కట్కూరి అలివేలు, తిరుమలేష్, షేక్ హసీనా జాంగిర్, మంచాల శంకర్, కట్కూరి శేఖర్, బోగస్ శేఖర్, మంచాల నవీన్, వేణుగోపాల చారి, చిలకమర్రి వంశీ చార్యులు, భువనాచార్యులు తదితరులు పాల్గొన్నారు.



# సొంత నిధులతో రోడ్డుకు ప్యాచ్ వర్క్ చేపట్టిన ఉపసర్పంచ్ మహిపాల్ రెడ్డి



**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి)**

మండలంలోని కనుముక్కల గ్రామంలో శనివారం గ్రామ ఉపసర్పంచ్ పడమటి మహిపాల్ రెడ్డి సొంత నిధులతో మూడో వార్డు డాంబర్ రోడ్డుపై పైప్లైన్ కోసం తవ్విన గుంతలకు ప్యాచ్ వర్క్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పనుల కోసం సుమారు రూ.20 వేల నిధులు ఖర్చు చేశారు. గ్రామాభివృద్ధికి సొంత నిధులతో ముందుకు వచ్చిన ఉపసర్పంచ్ మహిపాల్ రెడ్డిని గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చుక్క శోభా శంకర్, వార్డు మెంబర్లు, గ్రామ కార్యదర్శి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సహకార సంఘాన్ని ఏర్పాటు చేయాలి

### డిసిసిబి చైర్మన్ కి వినతిపత్రం అందజేత

**గరిడేపల్లి,డిసెంబర్ 27(ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలో నూతన రైతు సహకార సంఘాన్ని ఏర్పాటు చేయాలని మలిదశ ఉద్యమకారుల జేఏసీ కన్వీనర్ మేకల నాగేశ్వరరావు,గ్రామ సర్పంచ్ చెన్నగాని సాంబయ్య డిమాండ్ చేశారు.నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కి శనివారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయినిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో ఉండటం వలన గ్రామ రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెలిదండ గ్రామంతో పాటు శివారు గ్రామాల్లో రైతుల సంఖ్య, సాగుభూమి విస్తీర్ణం కూడా అధికంగా ఉందని దీనిని దృష్టిలో పెట్టుకొని గ్రామంలో కొత్తగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు.నూతన సహకార సంఘం ఏర్పాటైతే విత్తనాలు,ఎరువులు, పురుగుమందులు తక్కువ ధరలకు లభించడమే కాకుండా,పంటల కొనుగోలు,నిల్వ,మార్కెటింగ్ వ్యవస్థలో కూడా సహకారం అందుతుంది. అదనంగా,ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు కావడానికి ఇది ఉపయోగపడుతుం దని రైతులు పేర్కొన్నారు.వెలిదండ లో రైతుల ఆర్థికాభివృద్ధికి సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి నూతన రైతు సహకార సంఘం ఏర్పాటు కోసం తక్షణ చర్యలు చేపట్టాలని గ్రామ రైతులు డిమాండ్ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు చెన్నగాని వెంకన్న, బెల్లంకొండ మోహన్ రంగా, కందుల వినోద్,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.




# నిర్లక్ష్యం.. పొరపాటు.. ఫలితం






### చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చిన విద్యార్థి మృతి

### మంచినీళ్లు అనుకొని కెమికల్ తాగిన విద్యార్థి

### వైద్య సిబ్బంది నిర్లక్ష్యమంటూ బంధువుల ఆరోపణ



**మిర్యాలగూడ,డిసెంబర్ 27,( ప్రజాజ్యోతి ):**

ఆసుపత్రి యాజమాన్యం నిర్లక్ష్యం.. తల్లి పొరపాటు వెరసి విద్యార్థి ప్రాణాలు తీశాయి.జ్వరంతో బాధపడుతున్న యువకుడు తల్లితో చికిత్స కోసం ఆసుపత్రికి వస్తే అక్కడ మంచి నీరు అనుకొని యాసిడ్ వాటర్ ను తాగడంతో ఆ యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శనివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చోటుచేసుకుంది. బాధితులు, తెలిసిన వివరాల ప్రకారం అనుముల మండలం చిన్న అనుముల గ్రామానికి చెందిన సంద్ర గణేష్(19) హైదరాబాదులోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. గత కొన్ని రోజులుగా జ్వరంతో బాధపడుతున్న గణేష్ ని తల్లిదండ్రులు ఇంటికి తీసుకువచ్చారు. జ్వరం తగ్గకపోవడంతో మిర్యాలగూడలోని కృష్ణ సాయి హాస్పిటల్ కు తీసుకువచ్చారు. జ్వరం ఎక్కువగా ఉండడం, కన్సల్ట్ డాక్టర్ రాకపోవడంతో,తల్లి రామలింగమ్మ డోలో టాబ్లెట్ ను తన కుమారుడికి ఇచ్చి మంచినీళ్ల కోసం వెళ్ళింది. హాస్పిటల్లో మంచినీళ్ల క్యాన్ పక్కనే ఒక బాటిల్లో నీళ్లు ఉన్నాయి అనుకొని ఆ బాటిల్ తీసుకొని తన కుమారుడికి టాబ్లెట్ వేసి అందించింది.నీళ్లనుకొని ఆ రసాయనం తాగగానే ఆ యువకుడు వెంటనే వాంతులు చేసుకొని అక్కడికక్కడే స్పృహ తప్పి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు.వెంటనే చికిత్స నిమిత్తం మరో ప్రయివేట్ ఆసుపత్రి కి తరలించడం తో మృతి చెందాడు.మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన గణేష్ తల్లిదండ్రులు బంధువులు హాస్పిటల్ వద్దకు పెద్ద ఎత్తున చేరుకున్నారు. ఒక్కగానొక్క కుమారుడు చేతికి అందివచ్చే వేళ అనుకోకుండా మృత్యుపాలు కావటంతో ఆ తల్లిదండ్రుల రోదనతో ఆస్పత్రి వద్ద విషాదఛాయలు నెలకొన్నాయి. మంచినీళ్లు తాగే క్యాన్ వద్ద ప్రమాదకరమైన ఆపరేషన్ థియేటర్లో వాడే కెమికల్ ను పెట్టడం వల్లనే తన కుమారుడుచనిపోయాడని ఆరోపిస్తూ హాస్పిటల్ ఎదుట ఆందోళన చేపట్టారు.కేసు కాకుండా హాస్పిటల్ యాజమాన్యం బాధితులతో రాజీకి ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది.



# ఘనంగా స్వామి అయ్యప్ప 45వ మహా మండల పూజ

## నేడు నగర సంకీర్తన, స్వామివారి ఊరేగింపు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 27(ప్రజాజ్యోతి):**



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డు నందు గల అయ్యప్ప స్వామి దేవాలయం నందు శనివారం మహా మండల పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామివారికి సుప్రభాత సేవ, దీపారాధన, లక్ష్మీ గణపతి హోమం, ధ్వజారోహణం, ఉషః పూజ శివేలి, గోమాత పూజ, నవకలశ పూజ, మూలవిరాటుకు పంచామృత అభిషేకం, పాలాభిషేకం, అష్టాదశ పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం దీక్ష స్వాములతో పాటు భక్తులందరికీ అన్న ప్రసాదాన్ని అందించారు. రాత్రి దివ్య పదునెట్టాంపడి పూజ కార్యక్రమం, మహాపంచామృత అభిషేకం నిర్వహించారు. నేడు నగర సంకీర్తనతో పాటు స్వామివారి ఊరేగింపును నిర్వహించనున్నారు. ఈ వేడుకలలో గౌరవ అధ్యక్షులు సముద్రాల రామకృష్ణ, అధ్యక్షులు బెలిదె శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి ఎలుగూరి రాంబాబు గౌడ్, కోశాధికారి బచ్చు శ్రీనివాస్, ఆలయ గురుస్వామి గొట్టెముక్కల శ్రీనివాస్ రెడ్డి, అన్నదాన కమిటీ చైర్మన్ సుంకరిశెట్టి చంద్రశేఖర్, క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు మట్టపల్లి రాధాకృష్ణ, భూపతి శ్రీనివాస్, జటంగి రవి, మానసాని నాగేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు, సేవకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి: సర్పంచ్ మల్లిఖార్జున్



**నూతనకల్.. డిసెంబర్ 27 ప్రజా జ్యోతి :**

సమభావన సంఘాల బలోపేతానికి వివోఏలు కృషి చేయాలని సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ కోరారు. శనివారం నూతనకల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇటీవల సర్పంచిగా బాధ్యతలు స్వీకరించిన మహేశ్వరం మల్లికార్జున్ ను వివోఏలు, మహిళా సంఘాల సభ్యులు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... మహిళలు అన్ని రంగాలలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ బంధం అధ్యక్షులు గోపగాని సరిత, కోన లావణ్య, ఆభేద, వివోఏలు కందుకూరి భాగ్యలక్ష్మి, కాసర్ల అనిల్, కల్లెం సునీత, గ్రామపంచాయతీ సిబ్బంది శంబయ్య, మహిళా సంఘాల సభ్యులు తదితరులు ఉన్నారు.

# ఎస్సై సురేష్ రెడ్డి ను సస్పెండ్ చేయాలి - ఎమ్మార్పీఎస్




చింతలపాలెం డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి) : కర్ల రాజేష్ మృతికి కారకులైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి, సంబంధిత పోలీస్ సిబ్బందిని సస్పెండ్ చేసే వరకు పోరాటం ఆగదని చింతలపాలెం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రాకేష్ కుమార్ మాదిగ స్పష్టం చేశారు. పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్ష ఆదివారం నాటికి ఐదో రోజుకు చేరింది. ఈ దీక్షకు సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఉస్తేల నారాయణ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఉంగరాల సైదా మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బాల చంద్రుడు, ఆరోన్, గ్రామ శాఖ అధ్యక్షులు చింతిరాల గోపి, బొంగరల వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పి అనుబంధ సంఘాల నాయకులు రామారావు, నాగరాజు, ప్రభాకర్, శ్రీను, కొండలు, రాజు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోవర్టుల వల్లనే బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి ఓటమి

**ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పుకుంటున్నట్లు నేతల ప్రకటన "సంస్థాన్ "లో బిఆర్ఎస్ పార్టీని ప్రక్షాళన చేసి పటిష్టం చేస్తాం-బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు నర్రి నరసింహ స్పష్టం**

సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 27, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి ఓటమికి పార్టీలోని కోవర్టులే కారణమని బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు నర్రి నరసింహ స్పష్టం చేశారు. శనివారం సంస్థాన్ నారాయణపురం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారం చేసిన తీరు ఓటమికి గల కారణాలపై సమీక్ష నిర్వహించారు. పార్టీ సర్పంచ్ అభ్యర్థి అంతటి భాగ్యలక్ష్మి, వార్డు అభ్యర్థులు ఓడిపోవడానికి పార్టీలో కొందరు కోవర్టులుగా పనిచేయడం వల్లనే పార్టీకి నష్టం జరిగిందని స్పష్టం చేశారు. పార్టీలోనే ఉంటూ ప్రత్యర్థులకు సహకరించడం పట్ల ఆగ్రహించారు. అందుకు బాధ్యులైన వారిపై త్వరలోనే చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. సంస్థాన్ నారాయణపురం గ్రామంలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి వార్డు సభ్యుల ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ గ్రామ శాఖ అధ్యక్షులుగా పనిచేస్తున్న తెలంగాణ బిక్షం, చిలువేరు లారీ బిక్షం లు స్వచ్ఛందంగా తమ పదవుల నుంచి వైదొలుగుతున్నట్లుగా సమావేశంలో ప్రకటించారు. త్వరలో ఏర్పాటు చేసే నూతన కమిటీకి పూర్తిగా సహకరిస్తామని వివరించారు. గ్రామంలో బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నర్రి నరసింహ తెలిపారు. సర్పంచ్ అభ్యర్థి గా పోటీ చేసి నా అంతటి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఎన్నికల్లో తన గెలుపునకు కృషి చేసిన పార్టీ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మార్కెట్ యార్డులో సాధారణ సమావేశం

**మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మార్కెట్ యార్డులో శనివారం మార్కెట్ కమిటీ చైర్మన్ అయినా అలా చైతన్య మహేందర్ రెడ్డి సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మార్కెట్ యార్డులో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి మాట్లాడారు. నూతన గోదాం నిర్మాణం ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. మార్కెట్ యార్డ్ నుండి ఇతర రాష్ట్రాల్లో మార్కెట్ యార్డులను సందర్శించామన్నారు. సీసీఐ కేంద్రాల నిర్వహణ గురించి చర్చించారు. ఇతర అభివృద్ధి పనుల గురించి కూడా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ పద్మజ, డైరెక్టర్లు సిలువేరు బాలరాజు, విట్టల్ నాయక్, చిలుకు కిష్టయ్య, పాండురంగం, ఎగిడి యాదగిరి, నజురుద్దీన్, పట్టు నాయక్, పుచ్చల జాంగిర్ , సముద్రాల సత్యనారాయణ, గుండగూడెం సర్పంచ్ మంజుల పాల్గొన్నారు.

# సికిందర్ నగర్ లో క్రిస్మస్ వేడుకలు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే ఐలయ్య

**ఆలేరు డిసెంబర్ 27 ( ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని సికిందర్ నగర్ గ్రామంలో క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరై సోదరీ సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రదీప్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంగపురం మల్లేష్, కాటేపల్లి సర్పంచ్ జయమ్మ నగర గౌడ్, ఆరెగూడెం గ్రామ సర్పంచ్ దివ్య మకర జ్యోతి, మహిళా మండల పార్టీ అధ్యక్షురాలు ఝాన్సీ, ఇక్కుర్తి సర్పంచ్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



# ఆరెగూడెం సర్పంచ్ దివ్య మకర జ్యోతి కి సన్మానం ఎమ్మెల్సీ బండ ప్రకాష్ ముదిరాజ్




**ఆలేరు డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో నూతనంగా ఎన్నికైన ముదిరాజు సర్పంచులు ఉపసర్పంచ్ లో సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్సీ బండ ప్రకాష్ ముదిరాజు హాజరై మోటకొండూరు మండలంలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన దివ్య మకర జ్యోతి కార్తీక్ స్థానిక ఎన్నికలలో సర్పంచ్ గా గెలుపొందడంతో వారికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మెమోరంటం అందజేశారు. వారి వెంట ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీ అధ్యక్షుడిని మర్యాద పూర్వకంగా కలిసిన సర్పంచ్



నూతనకల్.. డిసెంబర్ 27 ప్రజా జ్యోతి :మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామ సర్పంచ్ గా ఇటీవల ఎన్నికైన ఇమ్మడి జయకుమార్ సూర్యాపేట జిల్లా డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు.. మాజీ సూర్యాపేట జిల్లా డీసీసీ మాజీ అధ్యక్షులు చెవిటి వెంకన్నతో పాటు తన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు.. ఈ సందర్భంగా గుడిపాటి నర్సయ్య మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధిలో కీలకంగా పని చేయాలని సూచించారు. పార్టీలకు అతీతంగా ఆపద అని వచ్చిన ప్రతీ గ్రామస్థునికి గ్రామ ప్రథమ పౌరుడిగా ముందుండి సహకరించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో తోనుకునూరి సైదులు గౌడ్, పాల్వాయి పరశురాములు, ప్రసాద్, కట్ట సంజీవరెడ్డి, గంగాధరి శ్రీధర్, లక్ష్మణ్, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఘనంగా ఫ్రెషర్స్ డే

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి)మండలంలోని దేశ్‌ముఖి గ్రామంలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు జ్యోతి ప్రాజ్వలనంతో వేడుక ప్రారంభించి, విద్యార్థులను సామాజిక బాధ్యత, ఉన్నత లక్ష్య సాధనకు ప్రోత్సహించారు. సీనియర్ విద్యార్థులు జూనియర్లకు యూనివర్సిటీ విధులు, సాంస్కృతిక జీవితం గురించి అవగాహన కల్పించగా, కొత్త విద్యార్థులు సంగీతం, నృత్యం, ఆటపాటలతో ప్రదర్శనలు నిర్వహించి ఉల్లాసభరిత వాతావరణం సృష్టించారు. వివిధ పోటీల విజేతలకు బహుమతులు ఇచ్చి, డీన్లు, అధ్యాపకులు, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# నిరుపయోగంగా డబుల్ బెడ్ రూమ్ గృహాలు





## విష సర్పాలు ప్రవేశిస్తున్న వైనం భయాందోళనలో డబల్ బెడ్ రూమ్ కాలనీవాసులు..

**నడిగూడెం, డిసెంబర్ 27, ప్రజా జ్యోతి**

:మండలంలోని కరివిరాల గ్రామంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ గృహాలు కొంతకాలంగా నిరుపయోగంగా ఉంటున్నాయి. గ్రామంలో 50 డబల్ బెడ్ రూమ్ గృహాలు నిర్మించారు. కోదాడ ఆర్డీవో సమక్షంలో లాటరీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి గృహాలను కేటాయించారు. 50 గృహాల గాను 23 మంది మాత్రమే డబల్ బెడ్ రూమ్ గృహాల్లో ఉంటున్నారు. మిగిలిన 27 కుటుంబాలు నివాసం ఉండడం లేదు. దీంతో చెత్తాచెదారం పేరుకుపోతుంది. పిచ్చి చెట్లు మొలుస్తున్నాయి. మురుగునీరు ప్రవహిస్తుంది. పందికొక్కులు, ఎలుకలు, విష సర్పాలు, వీధి కుక్కలు సైతం స్వైర విహారం చేస్తున్నాయి. నివాసం ఉంటున్న వారి గృహాల్లోకి కూడా విష సర్పాలు ప్రవేశించడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గృహాల ముందు నుండే మురుగునీరు ప్రవహిస్తుంది. దీంతో నివాసం ఉంటున్న వారు ముక్కు మీద వేలు వేసుకొని ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. నిరుపయోగంగా ఉన్న గృహాలు మాత్రం దెబ్బ తింటున్నాయి. అధికారులకు పలుసార్లు విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని డివైఎఫ్ఐ జిల్లా నాయకులు కేశ గాని భద్రయ్య అన్నారు. సరైన సౌకర్యాలు లేకపోవడంతో డబల్ బెడ్ రూమ్



గృహాలను కేటాయించి కూడా ఉపయోగం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో చెరువు అలుగు పోస్తే డబల్ బెడ్ రూమ్ గృహాల మీదుగా వరద నీరు ప్రవహించి నివాసం ఉండేందుకు ఇబ్బంది కలిగిందన్నారు. ప్రస్తుతము డబల్ బెడ్ రూమ్ గృహాల్లో కి విష సర్పాలు ప్రవేశిస్తుండడంతో కరిస్తే పరిస్థితి ఏంటని నివాసం ఉంటున్న వారు ఆందోళన చెందుతున్నారు. గృహాలు కేటాయించిన వారంతా నివాసం ఉండేలా తగిన సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని భద్రయ్య అధికారులను కోరారు.

# సొంత ఖర్చులతో గ్రామాభివృద్ధికి శ్రీకారం



నూతనకల్.. డిసెంబర్ 27 ప్రజా జ్యోతి :మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామ సర్పంచ్ అంజపల్లి నరసమ్మలక్ష్మయ్య గ్రామస్తులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామ ప్రజలకు కట్టుకాలువను బాగు చేయిస్తామని ఇచ్చిన మాట ప్రకారం శనివారం కాలువను శుద్ధి చేసే పనులను వారు ప్రారంభించారు. పాలకాయ కొట్టి గ్రామఅభివృద్ధిలో తమ తొలి అడుగు వేశారు.. జేసీబీ, డోజర్ సహాయంతో కాలువను క్లీన్ చేయించారు.. తన స్వంత ఖర్చులతో కాలువలో గల చెట్లను, చెత్త చెదారం వ్యర్థ పదార్థాలను తొలగించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఊరి మధ్యలో గల కట్టుకాలువ చెట్లు, చెత్త, చెదార పదార్థాలతో నిండి ఉండడంతో ఈగలు, దోమల బెడద ఎక్కువై ప్రజలు రోగాల భారిన పడుతున్నారనే విషయాన్ని గమనించి గెలిచిన వెంటనే ప్రమాణ స్వీకారం అనంతరం కాలువను క్లీన్ చేసే పనిని చేయాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకే తమ సొంత ఖర్చులతో పనులను ప్రారంభించినట్టు వివరించారు. ఇచ్చిన మాట ప్రకారం గ్రామ అభివృద్ధికి తన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తొట్ల లింగయ్య, యల్లావుల నరేష్, బొజ్జ శ్రీను, బిక్కి అనిత, గ్రామస్తులు కందాల శంకర్ రెడ్డి, పులుసు సత్యం, గజ్జల కృష్ణారెడ్డి, బొజ్జ విజయ్, బత్తుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అల్లందేవి చెరువు గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్



సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 27, (ప్రజాజ్యోతి) : గ్రామంలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ప్రజల ఆరోగ్యం బాగుంటుందని సంస్థాన్ నారాయణపురం మండలం అల్లందేవి చెరువు గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ అన్నారు. శనివారం గ్రామంలోని 3, 6 వ వార్డులలో పెరిగిన పిచ్చి మొక్కలను చెత్తాచెదారాన్ని సిబ్బంది చేత తొలగింప చేశారు. సర్పంచు దగ్గరుండి పనులను పర్యవేక్షించారు. రెండు సంవత్సరాలుగా గ్రామానికి పాలకవర్గాలు లేకపోవడంతో వీధులన్నీ చెత్తాచెదారం పిచ్చి మొక్కలతో నిండిపోయాయని తెలిపారు. ప్రజలు గ్రామంలోని పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలని కోరారు. చెత్తను వీధులలో వేయకుండా గ్రామపంచాయతీ ట్రాక్టర్ వచ్చినప్పుడు అందులో వేయాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యల పరిష్కారానికి సర్పంచ్ పర్యటన



చౌటుప్పల్, డిసెంబర్ 27 ( ప్రజా జ్యోతి ) : ఎల్లం బావి గ్రామ సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం గంజి వనజ కృష్ణ శనివారం గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వీధులు, కాలనీల్లో తిరుగుతూ ప్రజలతో నేరుగా మాట్లాడి త్రాగునీటి సమస్య, రోడ్లు, పారిశుధ్యం, డ్రైనేజీ, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారు.అనంతరం స్థానిక పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించి గ్రామాభివృద్ధికి చేపట్టవలసిన పనులపై సుదీర్ఘంగా చర్చించారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు సమిష్టిగా కృషి చేయాలని, ప్రజల సహకారంతో సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని వనజ కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# స్కూటీ అదుపుతప్పి ఒకరు మృతి, ఇరువురికి గాయాలు



మిర్యాలగూడ, డిసెంబర్ 27,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ మండలంలోని అవంతిపురంలో శుక్రవారం అర్ధరాత్రి కోదాడ-జడ్చర్ల హైవే పై జరిగిన రోడ్డు ప్రమాదం లో సట్టు మనోజ్ (26) మృతిచెందగా, భూక్య సాయి శివ, గుడిసెల సురేష్ లు గాయాల పాలయ్యారు. రూరల్ ఎస్సై ఎం.లక్ష్మయ్య తెలిపిన వివరాల మేరకు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రానికి చెందిన మృతుడు మనోజ్ మిర్యాలగూడకు చెందిన తన మిత్రుడు రమావత్ రాకేష్ పుట్టినరోజు వేడుకలకు స్నేహితులు సాయి శివ, సురేష్ తో కలిసి హాజరయ్యారు. తిరిగి ఇంటికి వెళ్లేందుకు రాత్రి 11 గంటల సమయంలో స్కూటీపై బయలుదేరారు. సురేష్ స్కూటీ నడుపుతుండగా మనోజ్,సాయి శివాలు వెనక కూర్చుని వెళుతున్నారు. ఈ క్రమంలో స్కూటీని అతివేగంగా నడపడంతో అవంతిపురం వద్ద కెనరా బ్యాంక్ సమీపంలో స్కూటీ అదుపుతప్పి బోల్తాపడటంతో మనోజ్ కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే చనిపోయారు. మిగిలిన ఇద్దరికీ గాయాలయ్యాయి. మనోజ్ తండ్రి పుల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై లక్ష్మయ్య తెలిపారు.

# రాష్ట్ర విద్యా సదస్సును విజయవంతం చేయాలి

పోస్టర్ ను ఆవిష్కరించిన విద్యాధికారి ఛత్రు నాయక్

గరిడేపల్లి,డిసెంబర్ 27,(ప్రజా జ్యోతి) : జనగామలో ఈనెల 28,29న నిర్వహించనున్న రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ విద్యా సదస్సును విజయవంతం చేయాలని మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్ కోరారు.శనివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా సదస్సు పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు.సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సంక్షేమమే లక్ష్యంగా టీఎస్ యుటిఎఫ్ పనిచేస్తుందని తెలిపారు.సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు చేసిన ఘనత టీఎస్ యుటిఎఫ్ కు ఉందన్నారు.ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై సదస్సును జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ సంఘం జిల్లా కార్యదర్శి బాల సైదిరెడ్డి,పలువురు ఉపాధ్యాయు లు సంఘం నాయకులు,కార్యకర్త లు తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందజేత

హాలియా,డిసెంబర్27(ప్రజా జ్యోతి) మండలంలోని పులిమామిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామ వాస్తవ్యులు కొల్లు నరసింహారెడ్డి విద్యార్థులకు రూ.9000 ల విలువగల క్రీడా



సామాగ్రిని శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శైలజ ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయ సాధనలో విద్యార్థులు ముందుండాలని కోరారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులు ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో నరసింహ చారి,కొల్లు శ్రీనివాస్ రెడ్డి,ఉమా రెడ్డి,వినోద తదితరులు పాల్గొన్నారు.

# నట్టల నివారణ మందును రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## సర్పంచ్ కొలిశెట్టి రాంబాయమ్మ ..బుచ్చి పాపయ్య

మునగాల డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి):?ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని రైతులు, పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్ కొలిశెట్టి రాంబాయమ్మ బుచ్చి పాపయ్య అన్నారు. మండలంలో తాడ్వాయి గ్రామంలో పశువు వైద్య శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందును శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నట్టల నివారణతో జీవాల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. ఈ మందు ద్వారా మరణాలు తగ్గి, జీవాల ఆరోగ్యం మెరుగుతుపడుతుందని తెలిపారు. అనంతరం రైతులకు నట్టల నివారణ మందులను



అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పశువు వైద్యాధికారి ఇ భాస్కర్,ఉప సర్పంచ్ సైదులు, వార్డు సభ్యులు లాలమ్మ,జిల్లేపల్లి సుమన్, పేరాల మైసయ్య, కందుల లింగయ్య, మాజీ సొసైటీ డైరెక్టర్ గట్టు ఉపేందర్ రావు,జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్,సైదమ్మ, సాంబయ్య, మళోత్ బిక్షం, గోపాలమిత్ర మాతంగి సైదులు, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు నట్టల మందు పంపిణీ

**మఠంపల్లి డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి)**



మఠంపల్లి మండలంలోని కొత్త దొనబండ తండా గ్రామ పంచాయతీ లో తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న నట్టల నివారణ పథకంలో భాగంగా గ్రామంలో నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ బానోతు అరుణా దేశ్ పాండు ప్రారంభించారు.గ్రామంలోని గొర్రెలు,మేకలు తదితర పశువులకు నట్టల మందులు వేసి మండల పశువుల డాక్టర్ శ్రావణి రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జెవిఓ విజయ,ఎల్ ఎస్ఎ రమాకాంత్,గోపాల మిత్ర సిబ్బంది రాంమోహన్,హనుమా అజయ్,రైతులు ధరవతు రాజా,చందులాల్, చంద్రు,చారి,సైదాగ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మోదుగులమల్లెపల్లి సర్పంచిని సన్మానించిన మంత్రి, ఎమ్మెల్యే



చింతపల్లి డిసెంబర్ 27(ప్రజాజ్యోతి)స్థానికి ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ నూతన సర్పంచులను ఘనంగా సన్మంచిన మంత్రి రఘువీరారెడ్డి,ఎమ్మెల్యే బాలునాయక్. దేవరకొండ పట్టణ కేంద్రంలో ఉన్న శివసాయి గార్డెన్ లో మంత్రి, ఎమ్మెల్యే సర్పంచులను శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఇందులోనే భాగంగా చింతపల్లి మండలం మోదుగులమల్లెపల్లి గ్రామానికి చెందిన నూతన సర్పంచి ముద్దం మల్లేష్ గౌడ్ ని మంత్రి రఘువీరారెడ్డి, ఎమ్మెల్యే బాలునాయక్ శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న పరిస్కారం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని సూచించారు.ప్రజల నమ్మకాన్ని వమ్ము కాకుండా గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని కోరారు.గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే బాలునాయక్ హామీ ఇచ్చారు.

# ముక్కోటి ఏకాదశి ఉత్సవానికి రావాలని మంత్రి ఉత్తమ్ కు ఆహ్వానం



**మఠంపల్లి డిసెంబర్ 27(ప్రజా జ్యోతి)**

మఠంపల్లి మండలంలోని మట్టపల్లి మహాక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం నందు డిసెంబర్ 30వ తారీఖున జరిగే ముక్కోటి ఏకాదశి ఉత్సవానికి రాష్ట్ర పౌరసరఫరాల,భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ని దేవాలయం అనువంశిక ధర్మకర్తలు విజయకుమార్,మట్టపల్లిరావు,మట్టపల్లి సర్పంచ్ రామిశెట్టి విజయశాంతి అప్పారావు శనివారం వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి మంత్రి ని వైకుంఠ ఏకాదశి ఉత్సవానికి రావాలని ఆహ్వానించారు.వారి వెంట అర్చకులు ఉన్నారు.

# నకిలీ ఏజెంట్ల మాటలు నమ్మకండి

## వీసా దరఖాస్తుదారులకు అమెరికన్ ఎంబసీ హెచ్చరిక

**న్యూఢిల్లీ,**

మిడియేటర్ల మాటలు నమ్మి మోసపోవద్దని, వీసా దరఖాస్తుదారులకు భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం హెచ్చరికలు జారీ చేసింది. అమెరికా ఆంక్షల నేపథ్యంలో హెచ్-1బీ వీసా ప్రాసెసింగ్, రెన్యువల్స్ ఆలస్యమవుతుండటంపై యూఎస్ ఎంబసీ స్పందించింది. ఈ పరిస్థితిని అవకాశంగా తీసుకొని కొందరు నకిలీ ఏజెంట్లు మోసాలకు పాల్పడుతున్నారని పేర్కొంది. ఎలాంటి జాప్యాలకు తావు లేకుండా వీసా లభించేలా చూస్తామంటూ ఆ నకిలీ ఏజెంట్లు దరఖాస్తుదారుల్ని సంప్రదిస్తున్నారని అప్రమత్తం చేసింది. అలాంటి హామీలను నమ్మొద్దని, దానివల్ల ఆర్థికంగా నష్టం, ప్రయాణ ప్రణాళికల్లో ఇబ్బందులు తలెత్తవచ్చని ఎక్స్ వేదికగా అడ్వైజరీ జారీ చేసింది. వీసా అపాయింట్‌మెంట్లు అధికారిక వెబ్‌సైట్ల ద్వారానే షెడ్యూల్ అవుతాయని స్పష్టం చేసింది. ఈ పక్రియ ద్వారా కాకుండా ఇతర మార్గాల్లో ఎవరైనా వీసా ఇప్పిస్తామంటే అది మోసం కిందికే వస్తుందని హెచ్చరించింది. అధికారిక పక్రియలో భాగంగా పేర్కొన్న ఫీజు కంటే ఎక్కువ మొత్తం చెల్లించాల్సిన అవసరం లేదని సూచించింది. అమెరికా తీసుకొచ్చిన కొత్త సోషల్ మీడియా వెట్టింగ్ పాలసీ కారణంగా భారత హెచ్-1బీ దరఖాస్తుదారులు ఇబ్బంది పడుతోన్న సంగతి తెలిసిందే. దాని కారణంగా కొన్ని నెలల పాటు వీసా ఇంటర్వ్యూలు వాయిదా పడ్డాయి. ఈ వ్యవహారంపై మన దేశం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ అంశంపై అమెరికా వర్గాలతో చర్చిస్తున్నట్లు విదేశీ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించిన సంగతి తెలిసిందే.

# పాక్‌తో అప్రమత్తంగా ఉండాల్సిందే

## పాక్ సైనిక వ్యూహాలను తేలికగా తీసుకోరాదు

## కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ కీలక వ్యాఖ్యలు


**న్యూఢిల్లీ**

కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ తరవాత మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం వచ్చిందన్నారు. పాక్‌ను తక్కువ అంచనా వేయకుం డా అప్రమత్తంగా ఉండాలని, అలాగే దానిని నమ్మడానికి లేదన్నారు. పాకిస్థాన్‌లో మారుతున్న సైనిక వ్యూహాలు, అభివృద్ధి చెందుతున్న హైపర్ సోనిక్ క్షిపణి వ్యవస్థలను.. భారత్ తేలిగ్గా తీసుకోకూడదని హెచ్చరించారు . ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ థరూర్ ఈ వ్యాఖ్యలు చేశారు. పాక్‌తో ఉన్న గత అనుభవాల నుంచి భారత్ చాలా నేర్చుకున్నందున ఏ పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు పూర్తి సిద్ధంగా ఉండాలన్నారు. డ్రోన్లు, రాకెట్లు, క్షిపణుల తర్వాత హైపర్‌సోనిక్ సాంకేతికతపై పాక్ దృష్టిసారించిందన్నారు. ఇది భారత్ తేలికగా తీసుకునే విషయం కాదన్నారు. పాక్‌లో ప్రజాస్వామ్యం నామమాత్రంగానే ఉందని.. ఇప్పటికీ సైనిక ఆధిపత్యమే కొనసాగుతుందన్నారు. ఆర్థికంగా దుర్భర పరిస్థితిలో ఉన్న ఆ దేశం.. విదేశాల నుంచి అందే సాయంపైనే ఆధారపడుతుందని థరూర్ అన్నారు. ఇక, బంగ్లాదేశ్ దాని సొంత సమస్యలతో సతమతమవుతోందన్నారు.

# 108 అంబులెన్స్ వాహనం తనిఖీ

**గరిడేపల్లి,డిసెంబర్ 27(ప్రజా జ్యోతి)**

:మండల కేంద్రంలో 108 అంబులెన్స్ వాహనాన్ని శనివారం జిల్లా ఎమర్జెన్సీ మేనేజింగ్ ఎగ్జిక్యూటివ్ (ఈఎంఈ) శివరాం తనిఖీ చేశారు. 108 అంబులెన్స్ వాహనాన్ని తనిఖీ చేసి వాహనంలో అందుబాటులో ఉన్న వివిధ రకాల మందులను,వాహానానికి అమర్చి ఉన్న పలు రకాల పరికరాల పనితీరును,రికార్డుల నిర్వహణను, వాహన పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న 108 వాహనాన్ని సిబ్బంది ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ముఖ్యంగా ప్రతి కేసు పూర్తయిన తరువాత యథావిధిగా హైపోక్లోరైట్ ద్రావణంతో శుభ్రపరుచాలని తెలిపారు. మండలంలో విధులు నిర్వహిస్తున్న 108



సిబ్బంది చాలా చురుగ్గా పనిచేయడం అభినందనీయమని, అదే విధంగా ప్రజలకు ఎల్లప్పుడు 108 వాహనాన్ని అందుబాటులో ఉంచుతూ మరింత మెరుగైన వైద్య సేవలను అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో 108 పైలెట్ రవిబాబు,ఈఎంటి సరిత పాల్గొన్నారు.

# జీఓ 252 ను వెంటనే సవరించాలని నిరసనలు

### జర్నలిస్టులకు అన్యాయం చేస్తే సమాజమే సహించదు

### హక్కుల సాధన కోసం అంతు చూసేందుకైనా సంసిద్ధం

### టీయూడబ్ల్యూజే 143 జిల్లా అ ధ్యక్షులు గుండగోని జయశంకర్ గౌడ్

### కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టుల భారీ నిరసనలో కలెక్టర్ కు వినతి పత్రం

**నల్గొండ జిల్లా , చండూరు డిసెంబర్ 27 ,(ప్రజా జ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తాజా గా జారీ చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 252 ను వెంటనే సవరించి జర్నలిస్టులకు న్యాయం చేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ టీయూడబ్ల్యూజే 143 జిల్లా అధ్యక్షులు గుండగోని జయశంకర్ గౌడ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉత్త ర్వులు 252 జీవో సవరణ కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నల్ల గొండ కమిటీ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట భారీ నిరసన చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కి వినతి పత్రం



అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, డెస్క్ జర్నలిస్టుల హక్కులకు భంగం కలిగించే విధంగా తీసుకొచ్చిన జీఓ 252లోని నిబంధనలను వెంట నే సవరించాలని డిమాండ్ చేశారు. జీ ఓ 252 లో స్పష్టతలేని నిబంధన లు, అక్రిడిటేషన్లలో భారీ కోతలు, మీడియా అక్రిడిటేషన్ కార్డు మీడియా కార్డు పేరుతో గందరగోళం సృ ష్టించారని ఆరోపించారు. రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టుల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. కేబుల్ ఛానెల్స్, పార్ట్‌టైం రిపోర్టర్లు, ఇండిపెండెంట్ జర్నలిస్టులకు జరు గుతున్న అన్యాయాన్ని ప్రభుత్వం వెంటనే గుర్తించి, అర్హులైన ప్రతి జ ర్నలిస్టుకు అక్రిడిటేషన్ అందేలా జీ ఓ 252 ను పునఃసమీక్షించి సవరించాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించక పోతే, జర్నలిస్టుల హక్కుల సాధన కోసం రాజ్యాంగం కల్పించిన హక్కు ల ద్వారా దీర్ఘకాలిక ఆందోళన కా ర్యక్రమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. సమస్త జర్నలిస్టుల హక్కుల కోసం యూనియన్లకు అతీతంగా, ఐక్యంగా ఉద్యమిస్తామ న్నారు. జర్నలిస్టులకు అన్యాయం చేస్తే ఊరుకోబోమని, హక్కుల సాధన కోసం ప్రాణ త్యాగానికైనా జర్నలిస్టులు సిద్ధంగా ఉన్నారన్నారు. జీ ఓ 252 లో గజిబిజి నిబంధనల తో జర్నలిస్టుల హక్కులకు భంగం కలిగించే ప్రయత్నాలను మానుకో వాలన్నారు. 'మీడియా అక్రిడిటేషన్ కార్డు ? మీడియా కార్డు' పేరుతో గందరగోళం సృష్టిస్తున్నారని, ఏ కార్డు వల్ల ఏ ప్ర యోజనం అనే స్పష్టత లేదని విమ ర్శించారు. కొత్త నిబంధనలతో 10 వేలకు పైగా అక్రిడిటేషన్ల కోత పడే ప్రమాదం ఉందని, రిపోర్టర్లు?డెస్క్ జర్నలిస్టుల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలు మానుకోవాలని సూచించారు. కేబుల్ ఛానెల్స్, పార్ట్‌టైం రిపోర్టర్లకు తీవ్ర అన్యాయం జరగనుందని, ఇండిపెండెంట్ జర్నలిస్టుల అనుభవం 10 నుంచి 15 ఏళ్ల కు పెంపుపై అభ్యంతరం వ్యక్తం చేశారు. మెజారిటీ జర్నలిస్టులు వ్యతిరేకిస్తున్న జీ ఓ 252 ను వెంటనే సవరించాలని, ప్రభుత్వం స్పందించకపోతే దీర్ఘకాలిక ఆందోళనలకు వేనకాడేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శులు వీరస్వామి, శివకుమార్, అన్నబోయిన మట్టయ్య, మామిడి దుర్గా ప్రసాద్, బి.జనార్ధన్ రెడ్డి, నాగేశ్వర్ రావు, మేకల వరుణమ్మ, సురేష్, లక్ష్మీనా రాయణ, సత్య విజయ్, గాదె రమేష్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, గాలెంక గురుపాదం, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి దండంపల్లి రవికుమార్ గౌడ్ , లక్ష్మీనారాయణ, పోటో జర్నలిస్టుల అసోసియేషన్ ప్రతినిధులు వెంకటరమణ, ముచర్ల శ్రీనివాస్ గౌడ్, కారింగ్ శ్రీనివాస్ గౌడ్, దండపల్లి రవికుమార్, మధు, డిజెటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు పగడాల సురేష్, ప్రధాన కార్యదర్శి తాడిశెట్టి లక్ష్మీనారాయణ, సభ్యులు నరేందర్ రాజు, అజీజ్, నాగరాజు, సురేష్ వెంకటేశ్వర్లు జాకీర్, శ్రీనివాస్, సాయి, శీను, గిరి, టియూడబ్లు జే నియోజక అధ్యక్షులు లక్షణ్, కొ మ్ముగిరి, ప్రసన్న, ఆంజనేయులు, భిక్షం, వినోద్, సైదులు, జర్నలిస్టు లు, డెస్క్ జర్నలిస్టులు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విశాఖలో జాతీయ గిరిజన యువ సమ్మేళనం

### 30 నుంచి జనవరి 5వ తేదీ వరకు నిర్వహణ

**విశాఖపట్టణం,**

విశాఖ మహా నగరంలో జాతీయ గిరిజన యువ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు మేరా యువ భారత్ డిప్యూటీ డైరెక్టర్ జి. మహేశ్వర రావు తెలిపారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా ఈ నెల 30 నుంచి జనవరి 5వ తేదీ వరకు 17 వ జాతీయ గిరిజన యువ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ, కేంద్ర యువజన వ్యవహారాల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో వరుసగా ఈ ఏడాది కూడా స్మార్ట్ సిటీ విశాఖలో గిరిజన సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. యూత్ హాస్టల్లో శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్ గఢ్, ఒడిశా, జార్ఖండ్ రాష్ట్రాల నుంచి 200 మంది గిరిజన యువతీ యువకులు సమ్మేళనంలో పాల్గొంటారని అన్నారు. స్థానిక సంస్కృతి, సాంప్రదాయాలను తెలియజేయడం, గిరిజన సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను ఇక్కడ వారికి చాటి చెప్పడమే ఈ సమ్మేళనం లక్ష్యమన్నారు. ఈ పర్యటనలో ఆదివాసీ యువతీ యువకులు ప్రభుత్వ పారిశ్రామిక ప్రాంతాలు పర్యాటక ప్రదేశాలను సందర్శిస్తారని చెప్పారు. గిరిజన అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాల గురించి కూడా తెలియజేయనున్నట్లు తెలిపారు. సమ్మేళనంలో నాలుగు రాష్ట్రాల గిరిజన యువతీ యువకులు ఆయా ప్రాంతాల కళారూపాలను ప్రదర్శిస్తారని అన్నారు. దేశ పురోగతిలో గిరిజనులను భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు ఈ సమ్మేళనం ఎంతగానో దోహద పడుతుందని డిప్యూటీ డైరెక్టర్ మహేశ్వరరావు తెలియజేశారు. పాత్రికేయుల సమావేశంలో నేరయోభారత్ రిసోర్స్ పర్సన్ ఎన్ నాగేశ్వరరావు ఎన్ఎస్ఎస్ నేషనల్ అవార్డు గ్రహీత ఆర్. లీలా ప్రసాద్ పాల్గొన్నారు.

# తిరుమలలో వైకుంఠ ఏర్పాట్లు పూర్తి

### టోకెన్ ఉన్నవారికి మాత్రమే దర్శనాలు

**తిరుపతి**

తిరుమలలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు పెద్ద ఎత్తున చేపట్టారు. టోకెన్ ఉన్న భక్తులకే దర్శనం అంటూ టిటిడి ప్రకటన చేసింది. శ్రీవాణజ టిక్కెట్లను రద్దు చేశారు. జనవరి రెండు వరకు అంటే 30 నుంచి 2 వరకు కేవలం టోకెన్ దర్శాలు మాత్రమే ఉంటాయి. ఈనెల 30వ తేదీ నుంచి జనవరి 8వ తేదీ వరకు తిరుమల వైకుంఠ ద్వార దర్శనాలు జరగనున్న తెలిసిందే. ఈ సందర్భంగా టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి మాట్లాడుతూ...ఏర్పాట్లు పూర్తయ్యాయని అన్నారు. తిరుమల వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చౌదరి తెలిపారు. డిసెంబర్ 30, 31, జనవరి 1వ తేదీ టోకెన్స్ ఉన్న భక్తులకు మాత్రమే వైకుంఠ ద్వారా దర్శనం కల్పిస్తామని ఆయన వెల్లడించారు. టోకెన్ పొందిన ప్రతి భక్తుడికీ రెండు నుంచి మూడు గంటల్లోనే వైకుంఠ ద్వారా దర్శనం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. జనవరి 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకూ ఎటువంటి టోకెన్స్ లేకపోయినా.. సర్వదర్శనం ద్వారా భక్తులకు స్వామివారి దర్శనం కలుగజేస్తామని తెలిపారు. ఈ ఏడాది సుమారు 8లక్షల మంది భక్తులకు వైకుంఠ ద్వారా దర్శనం కల్పించే విధంగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పుకొచ్చారు. ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులకు మాత్రమే బ్రేక్ దర్శనం కల్పిస్తామని చెప్పారు. భక్తులు టీటీడీ ఇచ్చిన సూచనలను గమనించి తిరుమల పర్యటనను ప్లాన్ చేసుకోవాలని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి తెలిపారు.